
మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

## నేటిమాట



“ “ఐక్యత లేని అంగబలం బలం కాదు, అది సమన్వయం మరియు సరిగ్గా ఐక్యమైతే తప్ప, అది ఆధ్యాత్మిక శక్తి అవుతుంది.”

-సర్దార్ వల్లభాయ్ పటేల్

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :43 | ఆదివారం , 12 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# పట్నం పల్లె బాట

- సంక్రాంతి పండుగ నేపథ్యంలో రద్దీ
- ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు
- చాలీచాలని బస్సులు, రైళ్లలో సీట్లు దొరక్క అవస్థలు
- పండగ కోసం 6 వేల 432 బస్సులను నడుపుతున్న టీజీఎస్ ఆర్టీసీ
- సరిపడా బస్సులు లేక గంటల కొద్దీ నిరీక్షణ
- పండగ రద్దీని ఆసరగా చేసుకుని ఎక్కువ చార్జీలు వసూలు
- దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు బస్సు ఆపరేటర్లు
- ప్రయాణీకల జేబులకు చిల్లు
- మంత్రి పొన్నం హెచ్చరికలు భేఖాతారు
- పెరిగిన విమాన చార్జీలు
- విశాఖకు గరిష్టంగా రూ.17వేల నుంచి రూ.18 వేల మధ్య టికెట్ ధరలు
- కిక్కిరిసిన హైదరాబాద్– విజయవాడ హైవే
- కిలోమీటర్ మేర నిలిచిపోయిన వాహనాలు

**హైదరాబాద్ ,11 జనవరి ( క్రాంతి న్యూస్ ):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో రద్దీతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. పండుక్కి సొంతూరు వెళ్లేందుకు జనం పోటెత్తడంతో ప్రయాణ ప్రాంగణాలు కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ నుంచి పల్లెలకు ప్రజలు భారీగా కదలివెళ్తున్నారు. సికింద్రాబాద్, జేబీఎస్, ఎంజీబీఎస్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాండ్లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. పండుగపూట స్వగ్రామాలకు వెళ్దామంటే చాలీచాలని బస్సులు, రైళ్లలో సీట్లు దొరక్క అవస్థలు తప్పడం లేదని జనం వాపోయారు.

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్తున్న ప్రయాణికులతో హైదరాబాద్‌లోని ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ తోపాటు కూకట్‌పల్లి, ఆరాంఘర్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్, ఎల్బీనగర్ కూడలి, వనస్థలిపురం, హయత్‌నగర్ వద్ద వాహనాల రద్దీ నెలకొంది. ప్రధానంగా ఏపీకి వెళ్లే రోడ్లపై రద్దీ కనిపిస్తుండగా సంక్రాంతి పండగ కోసం దాదాపు 6 వేల 432 బస్సులను నడుపుతున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ తెలిపింది. హైదరాబాద్–విజయవాడ జాతీయరహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. వాహనాలు భారీగా తరలివెళ్లడంతో నగరం దాటేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది.

గంటలకొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి : రాష్ట్రంలో రెండో ప్రధాననగరం వరంగల్‌లోనూ రద్దీ నెలకొంది పండగరద్దీతో హనుమకొండ బస్టాండ్ జనసంద్రంగా మారింది. ఏకశిలా నగరం నుంచి సమీపంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు సరిపడా బస్సులు లేక గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. రద్దీకి సరిపడా బస్సులు నడపకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వాపోయారు

రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. జనరద్దీదృష్ట్యా రైల్వేశాఖ పలుప్రాంతాలకి ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. హైదరాబాద్ మెట్రో రైళ్లలోనూ రద్దీ కొనసాగుతోంది.

2 లో

## భారీ దందాకు

### తెరలేపిన ప్రైవేటు ట్రావెల్స్..


ప్రయాణికుల ఆందోళన



2 లో

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా జరుపుకునేందుకు జనం సొంతూళ్ల బాటపట్టారు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగను క్యాష్ చేసుకోనేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ భారీ దందాకు తెరలేపాయి.

## హైదరాబాద్ టూ విశాఖపట్నం టిక్కెట్ ధర రూ. 35 వేలు..



2 లో

తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ సీజన్ వచ్చిందంటే చాలు. అనేక మంది నగరాల నుంచి వారి ఊళ్లకు వెళ్లేందుకు పలు రకాలుగా ప్రయాణాలు చేస్తుంటారు. అయితే ఇదే సమయంలో పలువురు ప్రయాణికులు మాత్రం రూ. 35 వేల టిక్కెట్ ధరలు చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నెలాఖరులో కొత్త ఉస్మానియా

## ఆసుపత్రికి శంకుస్థాపన

: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,11జనవరి(క్రాంతిన్యూస్):** గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆసుపత్రికి నెలాఖరు వరకు శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో ఆయన సమీక్షించారు. గోషామహల్‌లో ప్రతిపాదిత స్థలానికి చెందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వీలైనంత త్వరగా వైద్యారోగ్యశాఖకు బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.


2 లో

# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

- యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దాడి
- పోలీసుల సమక్షంలోనే దాడులు
- ఫర్నీచర్‌ను ధ్వంసం.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై సైతం దాడికి యత్నం
- తెలంగాణలో గూండా రాజ్యం – కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు
- మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం
- దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి
- సమాధానం చెప్పలేక దాడులు – హరీష్ రావు
- ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం
- రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి నాయకులు భౌతిక దాడులు చేస్తున్నారు
- రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు – కవిత
- కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్నిగూండాల విభాగంగా తీర్చిదిద్దారు







2 లో

### మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం

- కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు.

### ఇలాంటి దాడులు పునరావృతమైతే ఊరుకునేది లేదు

- హరీశ్‌రావు


యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

### రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు

: కవిత

సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని, దాడులకు తెగబడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉన్నాయని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనపై కవిత స్పందించారు.

## జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు ఇస్తారా.. ఇవ్వరా?




**హైదరాబాద్,11జనవరి(క్రాంతిన్యూస్):**

కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ విషయంలో ఇదుగో వచ్చే.. అదిగో వచ్చే అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటనలు చేయడంతో లబ్ధిదారులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కానీ ఏడాదిగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా మారాయని చెప్పవచ్చు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకొని ఏడాది గడిచింది. అయినా కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశే మిగులుతోంది.

2 లో

## అయ్యో దేవుడా..

### సెల్ఫీ కోసం వెళ్లి ఐదుగురు మృతి..




3లో

తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.. మార్కుక్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాంలో ఏడుగురు గల్లంతయ్యారు.. వారిలో ఐదుగురు మరణించారు.. ఇద్దరిని స్థానికులు కాపాడారు.. చనిపోయిన వారంతా 20 ఇళ్లలోపు వారే ఉన్నారు.. వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్ డ్యాం వద్దకు వెళ్లారు.

# ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా

## ఎందుకు మాట్లాడుతున్న దానం


**హైదరాబాద్,11జనవరి(క్రాంతిన్యూస్):** మాస్ లీడర్.. దానం నాగేందర్ రూటే సెపరేటు. ఆయన ఏ పార్టీలో ఉన్న..ఏ పదవిలో ఉన్న..ఎప్పుడు ఏదో ఒక ఇష్యూతో టాక్ ఆఫ్ ది మీడియాగా మారుతుంటారు. పక్కా హైదరాబాదీ స్లాంగ్‌తో డైలాగులు పేల్చుతూ, ధమ్కీలు ఇస్తూ తన హవా నడిపిస్తుంటారు. అయితే మొన్నటి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గూటికి చేరిన దానం నాగేందర్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందట. మంత్రి పదవి వస్తుందన్న ఆశతో హస్తం పార్టీలో చేరిన ఆయనకు అమాత్య యోగం దక్కలేదు.పైగా ఆయనకు ఇష్టం లేకపోయినా లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీగా కంటెస్ట్ చేయించారట కాంగ్రెస్ పెద్దలు.





5లో

తెలంగాణకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే




3లో

హైకోర్టు మొట్టికాయలు

: 'గేమ్‌ఛేంజర్' టికెట్ల ధరల పెంపు జీవోను ఉపసంహరించుకున్న రేవంత్ సర్కారు..!



3లో

ప్రతి సండే స్టేషన్‌కు వెళ్లనక్కర్లేదు


- నాంపల్లి కోర్టులో అల్లుఅర్జున్‌కు ఊరట



5లో

నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు.. నేను తెలంగాణ వాడినే

- దిల్ రాజు



8లో

సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు

# పట్నం పల్లె బాట

మొదటి పేజీ తరువాయి

నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు ప్రజలు మెట్రో రైళ్లలో ప్రయాణించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర వెళ్లే వారు ఎక్కువ మంది రైళ్లలో సీట్లు దొరక్క అవస్థలు పడ్డారు. ప్రత్యేక రైళ్లలో అన్‌రిజర్వ్డ్ సీట్లు ఎక్కువగా ఉంటే ఉపయోకరమని చెబుతున్నారు. ప్రత్యేక సర్వీసుల్లోనూ మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేకంగా 6432 బస్సులను నడుపుతోంది. ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరంఘర్ బస్‌స్టాండ్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని జిల్లాలకు 1600 వందల బస్సులు, ఏపీ వైపు 300 ప్రత్యేక బస్సులను నడిపేలా ప్రణాళిక చేశారు.

**వారికి మంత్రి పొన్నం హెచ్చరికలు..**

అయితే ఈ స్పెషల్ బస్సుల్లో అదనంగా 100 శాతం చార్జీలను వసూలు చేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. పండగ రద్దీని ఆసరగా చేసుకుని ఎక్కువ చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులను మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎక్కువ చార్జీలు వసూలు చేసే బస్సులను సీజ్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సంక్రాంతి పండుగకు ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ అయ్యాయి. పండుగ ముందు, తర్వాత కూడా వంద శాతం బుగింక్ పూర్తి అయ్యింది. ఈనెల 20 వరకు బస్సులేవీ ఖాళీ లేకపోవడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికుల పరిస్థితి సందిగ్ధంలో పడింది. చేసేదేమీ లేక డబ్బులు ఎక్కువైనా చాలా మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా ప్రైవేటు బస్సు ఆపరేటర్లు దోపిడీకి పాల్పడుతున్నారు.

**కిక్కిరిసిన హైదరాబాద్- విజయవాడ హైవే**

సొంత ఊరిలో సంక్రాంతిని బంధుమిత్రులతో కలిసి జరుపుకొనేందుకు ప్రజలు ఎవరి సొంత వాహనాల్లో వారు బయలుదేరడంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ఎల్బీనగర్ కూడలి వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీతో పాటు వ్యక్తిగత వాహనాలతో ఎల్బీనగర్ నుంచి పనామా వరకు ట్రాఫిక్? నెమ్మదిగా సాగుతోంది. సంక్రాంతి పండుగను ప్రజలు ఊరిలో జరుపుకొనేందుకు సొంత వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులంతా కార్లు, ఇతర వాహనాల్లో బయలు దేరారు. దీంతో వేలాది వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కాయి. మరో వైపు పంతంగి టోల్ ప్లాజా వద్ద కొన్ని నిమిషాల పాటు వాహనాలు నిలిచిపోతున్నాయి. నేడు, రేపు మరింత రద్దీ శని, ఆదివారాల్లో ఈ రద్దీ మరింత అధికంగా ఉండనుంది. పైగా ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. అప్పుడు హైవేపై వెళ్లే వాహనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. మరోవైపు చౌటుప్పల్‌లో అండర్‌పాస్ నిర్మిస్తుండటంతో రాకపోకలకు ఇప్పటికే సమస్యగా ఉంది. వీటన్నింటి కారణంగా సంక్రాంతికి వెళ్లే వాహనదారుల కోసం పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు.



# హైదరాబాద్ టూ విశాఖపట్నం
# టిక్కెట్ ధర రూ. 35 వేలు..

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన పండుగ సంక్రాంతి. అయితే ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆశిస్తారు. పండుగకు ముందే చాలామంది తమ పల్లెలకు, వారి స్వగ్రామాలకు వెళ్లాలని ప్లాన్ చేస్తారు. కానీ ఈసారి సంక్రాంతి పండుగ సమయంలో హైదరాబాద్ నుంచి ప్రయాణం చేసే పలువురికి మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. ఎందుకంటే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ట్రైన్లతోపాటు బస్సులు కూడా కిటకిటలాడుతున్నాయి. అనేక మంది ఈరోజే వెళ్లడంతో హైవేలతోపాటు ట్రైన్లు కూడా ప్రయాణికులతో రద్దీ రద్దీగా కనిపిస్తున్నాయి.

**ఈ ప్రయాణంలో మాత్రం...**

అయితే ఇదే సమయంలో ఫ్లైట్ ప్రయాణంలో హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళదామని చూస్తే టిక్కెట్ రేట్లు చూసిన ప్రయాణికులు షాక్ అవుతున్నారు. ఎందుకంటే నాన్ స్టాప్ ఫ్లైట్ రేట్లు రూ.17,500 ఉండగా, ఒక స్టాప్ విమాన ప్రయాణంలో ధరలు రూ. 27,188గా ఉన్నాయి. మరో విమాన ప్రయాణంలో రేటు రూ.35,000 ఉన్నట్లు మేక్ మై ట్రిప్ వెబ్‌సైట్లో చూపిస్తున్నాయి. అయితే ఈ రేట్లు మాత్రం జనవరి 11, జనవరి 12వ తేదీలలో మాత్రమే ఎక్కువగా కనిపిస్తున్నాయి. తర్వాత రోజుల్లో జనవరి 13న రూ. 5741గా ఉన్నాయి. ఇది చూసిన పలువురు ప్రయాణికులు ఆశ్చర్యపోతున్నారు.

**ప్రయాణికుల ఆవేదన..**

ఇంతవరకు ఇంత భారీ టిక్కెట్ ధరలు ఎప్పుడూ చూడలేదని ప్రయాణికులు అంటున్నారు. నిత్యం రూ.4,000 వేల నుంచి 7,000 మధ్య ఉండే ధరలు ఇప్పుడు భారీగా పెరిగాయని అంటున్నారు. పండుగ సీజన్ ప్రారంభం అయిపోతే ఒక్కసారిగా రూ.35,000 దాటిపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. విమానయాన సంస్థలు పండుగ సీజన్‌లో తమ సర్వీసులపై ఎక్కువ ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుని విమానాల టిక్కెట్ ధరలను పెంచాయాని చెబుతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేయాల్సిన వారు ఉంటారు. దీనికి తోడు ఈ సంవత్సరం డిమాండ్ భారీగా పెరిగింది. అందువల్ల, టిక్కెట్ ధరలు కూడా రెట్టింపు అయ్యాయి.

**నియంత్రణ చేయాలని..**

కొంతమంది ప్రయాణికులు ఈ ధరల పెరుగుదలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విమానయాన సంస్థలు ఈ ధరలను నిర్దేశించడంలో ఒప్పందాలను వ్యతిరేకంగా అమలు చేస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ధరలను పరిమితికి మించి పెంచారని మరికొంత మంది ప్రయాణికులు అంటున్నారు. ప్రైవేట్ విమాన సంస్థలు ప్రయాణికుల డిమాండ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ధరలు భారీగా పెంచి మరింత ఆదాయాన్ని పొందే దిశగా అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ఈ ధరల పెరుగుదలపై ప్రభుత్వాలు కూడా పరిశీలన చేయాలని కోరుతున్నారు. పండుగ సీజన్‌ను పురస్కరించుకుని ధరల పెరుగుదలపై నియంత్రణలు అమలు చేయాలని కోరుతున్నారు.

# భారీ దందాకు తెరలేపిన ప్రైవేటు ట్రావెల్స్..
## ప్రయాణికుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

పండుగకు సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణీకుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు బస్సు ఛార్జీల ధరలను భారీగా పెంచేశాయి. పండుగకు వెళ్లాలనుకునే వారికి టికెట్ల రేట్లు చూస్తేనే గుండెదడ వచ్చేలా పెంచేశారు.

విశాఖపట్టణం, విజయవాడ, కర్నూలు, రాజమండ్రి, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి ప్రముఖ నగరాలకు వెళ్లే ప్రాంతాల్లో టికెట్లు ధరలు చూస్తే కన్నీళ్లొస్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లేందుకు ఏసీ బస్సు ఛార్జీలు వెయ్యి నుంచి రూ.1800 వరకు ఉండేవి. ప్రస్తుతం పండుగ రద్దీని సొమ్ము చేసుకునేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు హైదరాబాద్ నుంచి విజయవాడకు రూ. 4వేల నుంచి 5వేల వరకు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వెళ్లాలనుకునే మధ్యతరగతి ప్రజలు ఈ టికెట్ల రేట్లు చూసి జంకుతున్నారు.

ఒక్కో టికెట్ పై రెండు నుంచి మూడువేల వరకు ఛార్జీలు పెంచడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే పండుగవేళ అంతే ఉంటాయి అంటూ ప్రైవేట్ ట్రావెల్స్ బుకాయిస్తున్నాయి. ఇంత ధరలు పెట్టి జేబులు గుల్లచేసుకొని సొంతగ్రామాలకు వెళ్లడం అవసరమా అని ప్రయాణికులు పునరాలోచనలో పడుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ అయితే, రూ. 100 నుంచి 200 వరకు పెంచితే పర్వాలేదని, కానీ, రూ. 2వేల నుంచి 5వేల వరకు పెంచడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీపైన ప్రభుత్వం స్పందించి టికెట్ ధరలు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలకు తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. పండుగ వేళ ప్రయాణికుల వద్ద అదనపు చార్జీలు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బస్సులను సీజ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ దందాపై రవాణా శాఖ కొరడా ఝుళిపిస్తుంది. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేయగా.. తాజాగా.. మరో పది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు అధికారులు. తెలంగాణలో ఎనిమిది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసు నమోదు చేయగా.. విశాఖలో రెండు ప్రైవేటు ట్రావెల్ బస్సులపై కేసులు నమోదు చేశారు. అధికార ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సంక్రాంతి పండుగకోసం నగర వాసులు సొంత గ్రామాలకు వెళ్తున్నారు. శుక్రవారం నుంచే బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో రద్దీ నెలకొంది. పిల్లలకు పండగ సెలవులకు తోడు.. శని, ఆదివారాల సెలవులతో ఈ తాకిడి మరీ ఎక్కువగా ఉంది. అలాగే హైదరాబాద్ నుంచి నల్గొండ, ఏపీవైపు వెళ్లే వాహనాలతో హైదరాబాద్ %–% విజయవాడ జాతీయ రహదారిపై విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఆదివారం సాయంత్రం వరకు ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉంది. పండగొచ్చిన ప్రతిసారీ ఈ సీన్లు మనకి కన్పిస్తూనే ఉంటాయ్. ఈసారి ఈ ఇబ్బంది కాస్తయిన తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

మరోవైపు సంక్రాంతి పండుగకు టీజీఎస్ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడుపుతోంది. ఐతే వీటికి అదనంగా ఛార్జీలు వసూలు ఉంటుంది. మొత్తం 6432 బస్ సర్వీసులు నడుపుతుండగా.. జనవరి 15వ తేదీ వరకు అందుబాటులో ఉండటమే కాకుండా.. తిరుగు ప్రయాణాలకోసం జనవరి 18,19 వరకూ రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. అయితే, అదనపు బాదుడుతో జనం జేబుకు చిల్లు పెట్టడంతో ప్రవేట్ బస్సులకు ఆర్టీసీ సర్వీసులకు తేడా లేకుండా పోయిందని కొందరు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఎన్ని వేల బస్సులు నడిపినా ఒక్క బస్ కూడా ఖాళీ లేకపోవడంతో బస్ స్టాండ్స్ దగ్గర సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రజలు పడిగాపులు గాస్తున్నారు.

# నెలాఖరులో కొత్త ఉస్మానియా
## ఆసుపత్రికి శంకుస్థాపన : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

రెండుశాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు చెందిన నమూనా మ్యాప్‌లని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్‌లలో సీఎం పలు మార్పులు, చేర్పులు సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులుడేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్న ముఖ్యమంత్రి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

భవిష్యత్తులో రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ వంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బంది తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలని నిర్దేశించారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేద తీరేందుకు గ్రీనరీ, పార్క్ సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకి ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

ఆసుపత్రికి అవసరమైన వివిధ విభాగాలతో పాటు అకడమిక్ బ్లాక్, నర్సింగ్ ఉద్యోగులకు హాస్టళ్లు కూడా నిర్మించాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. కార్పొరేట్ తరహాలో వైద్య విభాగాలు, అన్ని సేవలు అక్కడే అందుబాటులో ఉండాలని సూచించారు. ఇప్పుడున్న ఉస్మానియా ఆస్పత్రి భవనాలను చారిత్రక కట్టడాలుగా పరిరక్షిస్తామని మూసీ రివర్ డెవలప్?మెంట్? ప్రాజెక్టులో భాగంగా పర్యాటకులను ఆకట్టుకునే చారిత్రక భవనాలుగా తీర్చిదిద్దుతామని సీఎం గతంలోనే ప్రకటించారు.

ఉస్మానియా భవనం సురక్షితం కాదని, ఆసుపత్రికి పనికిరాదని రెండేళ్ల క్రితమే నిపుణుల కమిటీ తేల్చింది. భవనానికి మరమ్మతులు చేసినప్పటికీ ఆసుపత్రికి కాకుండా ఇతర అవసరాలకే ఉపయోగించవచ్చని తెలిపింది. వారసత్వ కట్టడమైనందున ఉస్మానియా భవనానికి ఆర్కిటెక్ట్ పర్యవేక్షణలో మరమ్మతులు చేయవచ్చని సూచించింది. దీంతో ప్రభుత్వం కొత్త ఆసుపత్రి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసింది.



# జనవరి 26 నుంచైనా
## కొత్త రేషన్‌కార్డులు ఇస్తారా.. ఇవ్వరా?

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో 89.97 లక్షల తెల్లరేషన్‌కార్డులు, 2.81కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన పేరుతో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. కొత్తరేషన్‌కార్డుల కోసం 10 లక్షల దరఖాస్తులు, కార్డుల్లో మార్పుల కోసం 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులకు ముందు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు చాలామంది ఉన్నారు. చాలా ఏండ్లుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో దరఖాస్తుదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీపై ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చాలా రోజులుగా ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల హుస్నాబాద్‌లో ప్రకటించారు. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. దీంతో ఈసారైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి చెప్పిన సమయం సమీపిస్తున్నా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, సర్వేలు కానీ ఇప్పటి వరకు మొదలు కాలేదు. సర్కారు విధివిధానాలు, కొత్త రేషన్‌కార్డుల జారీపై స్పష్టమైన ప్రకటన జారీ చేయక పోవడంతో వీరంతా అయోమయానికి గురవుతున్నారు.

ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హతలు, విధివిధానాల రూపకల్పనకు ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోనే ఒక సబ్ కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉండగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. విధివిధానాలు రూపొందిస్తామంటూ కమిటీ పలుసార్లు భేటీ కూడా అయ్యింది. కానీ ప్రభుత్వానికి ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. ఈ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు..? కొత్త కార్డులు జారీ చేసేదెప్పుడు అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీనికితోడు జనవరి 26నుంచి ఇస్తారని కొందరు, మార్చి తరువాతనే ఇస్తారని మరికొందరు మంత్రులు ప్రకటనలు ఇస్తుండడం, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు కనీసం అంకురార్పణ చేయకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల పంపిణీపై నీలినీడలు అలుముకుంటున్నాయి. కేవలం ప్రకటనలతో మభ్యపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




# హైకోర్టు మొట్టికాయలు
## : 'గేమ్‌ఛేంజర్' టికెట్ల ధరల పెంపు జీవోను ఉపసంహరించుకున్న రేవంత్ సర్కారు..!




తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో రేవంత్‌రెడ్డి సర్కారు వెనక్కి తగ్గింది. గేమ్ ఛేంజర్ టికెట్ల ధరల పెంపునకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. గేమ్ ఛేంజర్‌కు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకుంటున్నట్లు శనివారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో టికెట్ల ధరలతో పాటు అదనపు షోలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది. తెలంగాణలో ఇకపై తెల్లవారు జామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, ఆరోగ్య భద్రత దృష్ట్యా స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని పేర్కొంది.

పుష్ప–2 తర్వాత ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇకపై తెలంగాణలో టికెట్ల ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని ప్రకటించారు. ఇటీవల గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' మూవీకి ప్రభుత్వం టికెట్ల ధరలతో పాటు అదనపు షోలకు అనుమతి ఇచ్చింది. టికెట్ల ధరలు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ భరత్‌రాజ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. విచారణ జరిపిన కోర్టు.. సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని స్పష్టం చేసింది. నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని.. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని చెప్పింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశిస్తూ కేసు విచారణను వాయిదా వేసింది.

# మళ్లీ హైడ్రా కూల్చివేతలు

నెక్నాంపూర్ పెద్ద చెరువు ఎగువ ప్రాంతంలో గత కొన్నాళ్లుగా నిర్మాణాలు చేపడుతున్న లేక్ వ్యూ వెంచర్‌లో నాలుగు విల్లాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో శుక్రవారం కూల్చివేశారు. చెరువు బఫర్‌జోన్ల పరిధిలో నిర్మితమవుతున్న ఈ విల్లాలకు అనేకసార్లు మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినా.. మొండిగా నిర్మాణాలు చేపడుతుండటంతో స్థానిక ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ నెక్నాంపూర్‌లో పర్యటించిన మరుసటిరోజే కూల్చివేతలను చేపట్టారు. గతంలోనూ రెవెనూ, ఇరిగేషన్‌శాఖ అధికారులు లేక్ వ్యూ లే అవుట్‌లో వెలసిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. అయినా సదరు నిర్మాణదారుల్లో ఎలాంటి మార్పులు లేకపోవడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా అధికారుల పర్యటన తర్వాత సదరు బిల్డర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com



# తెలంగాణ

# అయ్యో దేవుడా..

## సెల్ఫీ కోసం వెళ్లి ఐదుగురు మృతి..

మొదటి పేజీ తరువాయి

మృతులు ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ధనుష్ (20), లోహిత్ (లక్కీ) (17), చీకట్ల దినేశ్వర్ (17), సాహిల్ (19), జతిన్ (17) గా గుర్తించారు.. కోమరి మృగంక్, ఎండి ఇబ్రహీం ఇద్దరూ బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్ఫీ కోసం డ్యామ్‌లోకి యువకులంతా డ్యాంలోకి దిగారు.. ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని ఏడుగురు డ్యామ్‌లోకి దిగారని పేర్కొంటున్నారు.. ఐదుగురు నీటిలో మునిగారు.. వీరిలో ఇద్దరు బయటపడ్డారని స్థానికులు తెలిపారు.

కొండపోచమ్మ సాగర్ డ్యాంలో గల్లంతై ఐదుగురు మరణించడంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.. గజ ఈతగాళ్లను రంగలోకి దించాలని.. అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మార్కుక్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాం లో గల్లంతయిన ఐదుగురిలో నలుగురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. గల్లంతయిన వారిలో ఇప్పటివరకూ దినేశ్వర్, జతీన్, ధనుష్, సాహిల్ మృతదేహాలను గజ ఈతగాళ్లు బయటకు తీసుకువచ్చారు. మరో యువకుడు లోహిత్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఏడుగురు యువకులు కొండపోచమ్మ ప్రాజెక్టులో ఈత కొట్టేందుకు సరదాగా వెళ్లారు. అయితే కాసేపటికే వారంతా నీళ్లల్లో మునిగిపోయారు. ఇద్దరు యువకులు ప్రాణాలతో బయటపడగా.. ఐదుగురు మాత్రం గల్లంతయ్యారు.

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. యువకుల గల్లంతైన విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారి కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారులు దగ్గరండి మరీ పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో గత ఈతగాళ్లను పోలీసులు రంగంలోకి దింగారు. నలుగురి మృతదేహాలు లభించగా.. మరో యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

### మంత్రి ఆదేశం..

యువకులు గల్లంతుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో మంత్రి మాట్లాడారు. అధికారులు వేగంగా సహాయక చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. ప్రాజెక్టుల వద్దకి ఈతకి వెళ్లినప్పుడు యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం సూచించారు.

### ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందటం మనస్సును కలిచి వేసింది - హరీష్ రావు


ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వెంటనే స్పందించారు. కొండపోచమ్మ సాగర్లో హైదరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందడం బాధాకరం. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందటం నా మనస్సును కలిచి వేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తన ఎక్స్ లో రాసుకొచ్చారు.

### కేటీఆర్ దిగ్భ్రాంతి..

మరోవైపు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొండపోచమ్మ సాగర్ డ్యాంలో ప్రమాదవశాత్తూ ఐదుగురు గల్లంతు కావడం తనను తీవ్రంగా కలిచివేసినట్లు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. యువకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి అకాల మరణం ఆ కుటుంబాలకు తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి సండే స్టేషన్‌కు వెళ్లనక్కర్లేదు

## - నాంపల్లి కోర్టులో అల్లుఅర్జున్‌కు ఊరట



అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ప్రతి ఆదివారం చిక్కడ్‌పల్లి పోలీసుల ఎదుట హాజరు కావాలని ఇది వరకు విధించిన షరతు నుంచి మినహాయింపునిస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. షూటింగ్ నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలన్న అల్లు అభ్యర్థనను నాంపల్లి కోర్టు అంగీకరించింది.

నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట : సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో చిక్కడ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు కావడంతో సంధ్య థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్, ఆయన ప్రైవేటు భద్రతా సిబ్బందినా పైనా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తర్వాత అల్లు అర్జున్‌ను చిక్కడ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హైకోర్టులో మధ్యంతర బెయిల్ పొందిన అల్లు అర్జున్ మరుసటి రోజే జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఇది వరకే ఈ పిటిషన్‌పై విచారణ నిర్వహించిన నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సొంత పూచీకత్తు సమర్పించడంతో పాటు ప్రతి ఆదివారం చిక్కడ్‌పల్లి పోలీసుల ఎదుట హాజరయ్యి దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. దీంతో షూటింగ్ నిమిత్తం విదేశాలకు వెళ్లాలని అల్లు అర్జున్ నాంపల్లి కోర్టును అభ్యర్థించారు. భద్రతా కారణాల దృష్ట్యా ప్రతి ఆదివారం పీఎస్ ఎదుట హాజరు నుంచి మినహాయింపునివ్వాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. అల్లు అర్జున్ పిటిషన్‌పై సానుకూలంగా స్పందించిన నాంపల్లి కోర్టు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

మొదటి పేజీ తరువాయి

భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేయడం తెలంగాణ రాజకీయాలను వేడెక్కించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఆఫీసు ఎదుటే బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల సమక్షంలోనే ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడులకు పాల్పడినప్పటికీ.. వాళ్లు చోద్యం చూస్తూ ఉండటం గమనార్హం. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూ నాయకులు గుంపుగా వచ్చి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై సైతం దాడికి యత్నించారు.

అయితే దాడి గురించి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారంతా పోలీస్ స్టేషన్ ఎదుట భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. రేవంత్ చేతగాని పాలనపై విమర్శలను తట్టుకోలేకనే కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడ్డారని తెలిపింది. పాలన చేతగాక, మీ అసమర్థతపై ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని మండిపడింది.

**మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం - కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గూండా రాజ్యం చలాయిస్తున్నారని మండిపడ్డారు.

యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గూండాలను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని విమర్శించారు. దాడులు, గూండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. వెంటనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

**ఇలాంటి దాడులు పునరావృతమైతే ఊరుకునేది లేదు - హరీశ్‌రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని హరీశ్‌రావు తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. యథా రాజ తథా ప్రజా అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన అని ప్రశ్నించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా అని కాంగ్రెస్ నాయకులపై హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా అని నిలదీశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని.. తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

**రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు: కవిత**

సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని, దాడులకు తెగబడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉన్నాయని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనపై కవిత స్పందించారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ఈ దాడి పిరికిపంద చర్య అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతున్న మొహబ్బత్ కీ దుకాన్ ఇదేనా? అని ప్రశ్నించారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందన్నారు. హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్నిగూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

# ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా ఎందుకు మాట్లాడుతున్న దానం

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత అయినా మంత్రి పదవి వస్తుందని ఆశిస్తే భంగపాటు తప్పదని భావిస్తున్నారట. పైగా తను ఏదైనా పని చేయాలని అడిగితే ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదని గుస్సా అవుతున్నారట దానం. అందుకే కొన్నాళ్లుగా కాంగ్రెస్ సర్కార్ పెద్దలు, సీఎం రేవంత్ తీరుపై అసంతృప్తితో ఉన్నారట. ఈ నేపథ్యంలో దానం టంగ్ చేంజ్ చేశారన్న టాక్ వినిపిస్తోంది.

వైఎస్ హయాంలో గ్రేటర్ హైదరాబాద్‌లో రాజకీయంగా ఓ ఊపు ఊపిన దానం.. 2014 తర్వాత పెద్దగా చెప్పుకోదగ్గ పదవిలో ఉండలేకపోయారు. 2014లో ఓడిన దానం.. తిరిగి 2018లో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ గూటికి చేరారు. కేసీఆర్ క్యాబినెట్‌లో బెర్త్ ఆశించినా దక్కలేదు. తర్వాత హస్తం గూటికి చేరినా ఆయనను పట్టించుకునే నాధుడే లేడట. అందుకే దానం రూటు మార్చినట్లు చర్చ జరుగుతోంది. ఓ వైపు ప్రభుత్వాన్ని, మరోవైపు కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేలా మాట్లాడుతుండటంతో..ఈ వలస ఎమ్మెల్యే వ్యవహారం ఇబ్బందికరంగా మారిందని గాంధీభవన్ టాక్.

### అందుకే సైలెంట్?

పవర్ ఎక్కడుంటే దానం నాగేందర్ అక్కడుంటాడన్నది పబ్లిక్ మాట. అందుకు అనుగుణంగానే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన హస్తం పార్టీలోకి వెళ్లారు. కాంగ్రెస్ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమన్న చర్చ జరుగుతోంది. అయితే ఖైరతాబాద్ బైపోల్ వస్తే దానంకు టికెట్ ఇవ్వకూడదని హస్తం పార్టీ డిసైడ్ అయ్యిందన్న చర్చ కూడా జరిగింది. ఈ విషయాలన్నీ కాస్త ఆలస్యంగా గ్రహించిన దానం కొంత సైలెంట్ అయిపోయారట.

ఇక ఊరికే ఉండలేకే సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా మాట్లాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతున్న ఫార్ములా ఈ కార్ రేస్ విషయంలో దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయంటున్నారు.

ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నారని దానం నాగేందర్ అంటుండంతో ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదట. ఈ కార్ రేస్ వ్యవహారంలో అవినీతి జరిగిందని, దాన్ని నిరూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయంలో అధికార పార్టీలో ఉండి దానం నాగేందర్ ప్రతిపక్ష నేతకు అనుకూలంగా మాట్లాడటం ఏంటన్న చర్చ జరుగుతోంది.

ఈ ఒక్క ఇష్యూనే కాదు పలు సందర్భాల్లో దానం చేసిన కామెంట్స్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారాయన్న చర్చ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను విమర్శించేలా, సర్కార్‌ను కార్నర్ చేసేలా దానం కామెంట్స్ చేస్తున్నారని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారట. చెరువుల పరిరక్షణ కోసం తీసుకొచ్చిన హైడ్రాకు వ్యతిరేకంగా విమర్శలు చేసి ఇటు ప్రభుత్వాన్ని, అటు పార్టీని ఇరుకునపడేలా చేశారు దానం నాగేందర్.

### రేవంత్ అండ్ టీంకు ఏం చేయాలో అర్థం కావడం లేదా?

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయిన దానం.. పరోక్షంగా ప్రతిపక్షాలకు ఛాన్స్ ఇచ్చారని అప్పట్లో చర్చ జరిగింది. ఇక అల్లుఅర్జున్ అరెస్ట్ ఇష్యూలో కూడా దానం నాగేందర్ ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టడం చర్చనీయాంశమవుతోంది. అల్లుఅర్జున్ అరెస్ట్ సరికాదని, పార్టీకి నష్టమంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ చేయడంతో..రేవంత్ అండ్ టీంకు ఏం చేయాలో అర్థం కావడం లేదట.

అయితే దానం నాగేందర్ ఇలా ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం వెనుక అసలు కారణం వేరే ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. తన వ్యక్తిగత సమస్యలు కొన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరగా.. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులెవరు పెద్దగా పట్టించుకోవడం లేదట. అందుకే దానం ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకున పెట్టేలా మాట్లాడుతున్నారని అంటున్నారు. రివర్స్ గేర్ వేస్తేనే తనను పిలిచి బుజ్జగించి, అడిగిన పనులన్నీ చేసిపెడతారని దానం భావిస్తున్నారట.

ఈ నేపథ్యంలోనే లేటెస్ట్‌గా దానం కేసీఆర్‌ను పొగడటం.. ఫార్ములా ఈ రేస్ విషయంలో కేటీఆర్‌కు అనుకూలంగా మాట్లాడటం వంటివి చర్చకు వస్తున్నాయి. అయితే దానం తిరిగి కారు ఎక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ఎస్ మాత్రం దానం లాంటి లీడర్లను తీసుకోవద్దని.. అలాంటి నేతలను ఎంకరేజ్ చేయొద్దని డిసైడ్ అయిందట. సో అటు హస్తం పార్టీలో తన పనులు చక్కబెట్టుకోలేక..తిరిగి గులాబీ కండువా కప్పుకునే పరిస్థితి లేక..డైలమాలో ఉన్నారట దానం. అందుకే పొలిటికల్ రివర్స్ గేర్ వేశారని అంటున్నారు. దానం కామెంట్స్ మీద కాంగ్రెస్ నేతలు ఎలా స్పందిస్తారనేది చూడాలి మరి.



# ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక..

## ఉద్యోగులు, విద్యార్థులకు సూపర్ న్యూస్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు శుభవార్త వినిపించారు. సంక్రాంతి పండుగ కానుకగా వివిధ వర్గాలకు లబ్ధి కలిగించేలా కీలక బిల్లులకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఆర్థికశాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటుగా ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూడు గంటల పాటు సుధీర్ఘంగా సాగిన సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఆర్థిక శాఖ సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై చర్చించారు. అలాగే విద్యార్థులు,ఉద్యోగులు, పోలీసులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులపైనా చర్చ జరిగింది. సమీక్షా సమావేశం తర్వాత పలు పెండింగ్ బిల్లులు, బకాయిల చెల్లింపునకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ వివరాలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

" ప్రతి వర్గం నుంచి ఒత్తిడి ఉంది. కొత్త ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇప్పటికే ఉచిత గ్యాస్ హామీలను నెరవేర్చాం. అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. పింఛన్లు పెంచి ఇస్తున్నాం. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం. పడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టి పరుగులు తీయించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈ క్రమంలోనే ఆర్థిక శాఖపై ఈ రోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో రూ.6,700 కోట్ల నిధులను వివిధ వర్గాలకు విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది." అని పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

"రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, కాంట్రాక్టర్లు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా నిర్ణయాలు తీసుకున్నాం. ఉద్యోగుల జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు రూ.519 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించాం. పోలీసుల సరెండర్ లీవ్ పెండింగ్ బకాయిలు రూ.214 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించాం. సీపీఎస్‌కు సంబంధించి రూ.300 కోట్లు విడుదల చేస్తున్నాం. టీడీఎస్ బకాయిలు రూ.265 కోట్లు చెల్లించనున్నాం. ఉద్యోగులకు మొత్తంగా రూ.1300 కోట్లు విడుదల చేయనున్నాం. " అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

"విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించాం. ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడనుంది. సర్టిఫికేట్లు లేక విద్యార్థులు పడుతున్న అవస్థలను గమనించి ఈ మొత్తాన్ని విడుదల చేస్తున్నాం. అలాగే రూ.10 లక్షల లోపు బకాయిలు ఉన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించనున్నాం. ఈ నిర్ణయం ద్వారా 26 వేల మంది కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుంది. చిన్న కాంట్రాక్టర్లకు రూ.586 కోట్లు, అమరావతి కౌలు రైతులకు రూ.241 కోట్లు, చిరు వ్యాపారులకు రూ.100 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.500 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించాం" అని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు ఈ పెండింగ్ బిల్లులు, నిధుల విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.




# రూ.10 లక్షలు పెట్టి పుస్తకాలు కొన్న పవన్ కళ్యాణ్!.. ఏమేం కొన్నారంటే?



విజయవాడలో జరుగుతున్న బుక్ ఫెయిర్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. శనివారం ఉదయం బుక్ ఫెయిర్ వద్దకు వెళ్లిన పవన్ కళ్యాణ్.. పలు పుస్తకాలను కొనుగోలు చేశారు. దాదాపు రెండున్నర గంటలపాటు అక్కడ ఉన్న ఆయన పలు స్టాళ్లను పరిశీలించారు. అనేక పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ ఇలా మూడు భాషలకు చెందిన పుస్తకాలు పవన్ కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలను పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల రచనల వరకూ పలు పుస్తకాలు కొనుగోలు చేశారు. అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు, ఆధ్యాతిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. డా.విక్టర్ ఈ.ఫ్రాంకిల్ రాసిన 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' పుస్తకాన్ని ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేశారు. భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలను పవన్ కళ్యాణ్ కొనుగోలు చేశారు. సుమారుగా రూ.10 లక్షల విలువ చేసే పుస్తకాలను పవన్ కళ్యాణ్ కొనుగోలు చేసినట్లు తెలిసింది. పిఠాపురం నియోజకవర్గంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. అందుకోసం తన సొంత నిధులతో ఈ పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# వైఎస్ అభిషేక్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న వైఎస్ జగన్



వైసీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్ రెడ్డి అంత్యక్రియల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ జగన్ పెద్దనాన్న వైఎస్ ప్రకాష్ రెడ్డి మనవడు, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి కుమారుడే వైఎస్ అభిషేక్ రెడ్డి. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ అభిషేక్ రెడ్డి హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. వైఎస్ అభిషేక్ రెడ్డి అంత్యక్రియలను శనివారం ఆయన స్వగ్రామం పులివెందులలో నిర్వహించారు. అంత్యక్రియలకు వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతి, కుటుంబ సభ్యులు హాజరై అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ అభిషేక్ రెడ్డి అంతిమయాత్రలో వైఎస్ జగన్ పాల్గొన్నారు.

# రోడ్డుపై చిరుత ప్రత్యక్షం..

## బైక్ అదుపు తప్పి టీటీడీ ఉద్యోగికి తీవ్ర గాయాలు



ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో చిరుతపులి సంచారం మరోసారి కలకలం రేపింది. తిరుపతికి ఆనుకుని అటవీ ప్రాంతం ఉండటంతో అప్పుడప్పుడూ ఎస్వీ యూనివర్సిటీలో చిరుత పులి సంచారం అంటూ వార్తలు వస్తుంటాయి. అలాగే తిరుమల ఘాట్ రోడ్లలోనూ చిరుతలు సంచరిస్తూ శ్రీవారి భక్తులకు కనిపించిన ఘటనలు కూడా అప్పుడప్పుడూ జరుగుతూ ఉంటాయి. తాజాగా శనివారం తిరుపతిలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. చిరుత భయంతో ఓ టీటీడీ ఉద్యోగి గాయపడ్డాడు.

వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిలోని అలిపిరి సమీపంలో చిరుత సంచారం స్థానికులను, శ్రీవారి భక్తులను ఆందోళనకు గురిచేసింది. టీటీడీలో ఉద్యోగం చేస్తున్న విజయ్ కుమార్ అనే వ్యక్తి శనివారం సాయంత్రం బైక్ మీద వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన వేదిక్ యూనివర్సిటీ వద్దకు రాగానే రోడ్డు దాటుతున్న చిరుత.. విజయ్‌కుమార్‌కు కనిపించింది. దీంతో విజయ్ కుమార్ భయపడిపోయారు. వేగంగా అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో విజయ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి విజయ్‌కుమార్‌ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విజయ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విజయ్ కుమార్ తిరుమల అశ్విని ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు తెలిసింది.

ఈ ఘటనతో తిరుపతి వాసులు, శ్రీవారి భక్తులు భయపడిపోతున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లేందుకు జంకుతున్నారు. చిరుత పులి సంచారంపై మాచారం తెలుసుకున్న టీటీడీ అధికారులు, అటవీ సిబ్బంది స్థానికులకు అప్రమత్తం చేశారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలిపిరి సమీపంలో చిరుత సంచారం నేపథ్యంలో శ్రీవారి భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సిబ్బంది సూచించారు. అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు వెళ్తుంటారు. అయితే అలిపిరి సమీపంలోనే చిరుత కనిపించడంతో భక్తులను అప్రమత్తం చేశారు. మరోవైపు చిరుతను గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చిరుతను బంధించేందుకు ట్రాప్ కెమెరాలు, బోన్ ఏర్పాటు చేయడంపై చర్చిస్తున్నారు.

మరోవైపు వేదిక్ యూనివర్సిటీతో పాటు వెటర్నరీ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చిరుతపులి సంచరిస్తున్నట్లు ఇటీవల కాలంలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ బోను ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ అటవీశాఖ నిర్లక్ష్యంగా ఉందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



# తొక్కిసలాట ఘటన ప్రభావం..

## వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీపై టీటీడీ కీలక నిర్ణయం..!

తిరుమల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ విషయంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. జనవరి 10 నుంచి జనవరి 19 వరకూ తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం శ్రీవారి భక్తులకు టీటీడీ వైకుంఠ ద్వార సర్వ దర్శనం టోకెన్లు జారీ చేస్తోంది. అయితే జనవరి 8వ తేదీ తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.

జనవరి 10, 11, 12 రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను ఇప్పటికే జారీ చేశారు. ఈ టోకెన్లు పొందిన భక్తులు ప్రస్తుతం వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. అయితే జనవరి 19వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతా రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కేటాయింపు విషయంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా రోజులకు సంబంధించి జనవరి 13 నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయనున్నారు. రోజుకు 40 వేల టోకెన్లను శ్రీవారి భక్తులకు కేటాయిస్తారు. ఏరోజు సంబంధించిన టోకెన్లను అంతకు ముందు రోజు కేటాయించాలని టీటీడీ నిర్ణయించింది.

అలాగే వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాలను కూడా తగ్గించినట్లు తెలిసింది. గతంలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీకి 9 కేంద్రాలు ఏర్పాటు చేశారు. తిరుపతిలో 8, తిరుమలలో ఒక కేంద్రం ఏర్పాటు చేసిన టీటీడీ ..94 కౌంటర్ల ద్వారా టోకెన్లు కేటాయించేందుకు ఏర్పాట్లు చేసింది. అయితే భక్తుల రద్దీ కారణంగా బైరాగిపట్టెడ, జీవకోన వంటిచోట్ల తోపులాటలు, తొక్కిసలాటలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంల ఎల్లుండి నుంచి కేవలం మూడు కేంద్రాల్లోనే టోకెన్లు జారీ చేయాలని టీటీడీ భావిస్తున్నట్లు సమాచారం. తిరుపతిలో శ్రీవారి భక్తులకు టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్ వద్ద వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది.

మరోవైపు తిరుపతి తొక్కిసలాట ఘటనలో చనిపోయిన ఆరుగురి కుటుంబాలకు టీటీడీ పరిహారం అందించనుంది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఆదివారం నుంచి చెక్కులు పంపిణీ చేస్తారు. టీటీడీ సభ్యులు మృతుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి పరిహారం తాలుకూ చెక్కులు అందించనున్నారు. ఇందుకోసం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు రెండు కమిటీలను ఏర్పాటుచేశారు. విశాఖపట్నం, నర్సీపట్నంలోని మృతుల కుటుంబాలను కలిసే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీ దేవి, మహేందర్ రెడ్డి, ఎంఎస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారు. అలాగే రామమూర్తి, సుచిత్ర ఎల్లా, శాంతారాం, కృష్ణమూర్తి వైద్యనాథన్,నరేష్ కుమార్‌లతో కూడిన మరో బృందం తమిళనాడు, కేరళకు వెళ్లనుంది.

మరోవైపు చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం, వారి పిల్లలకు టీటీడీ సంస్థల్లో ఉచిత విద్య అందిస్తామని భరోసా ఇచ్చిన నేపథ్యంలో ఆ వివరాలను టీటీడీ సభ్యుల బృందం సేకరించనుంది. గాయపడిన వారికి పరిహారం అందించనున్నారు.



### పవన్ కళ్యాణ్‌కు మేము ఏమైనా డబ్బులిచ్చామా?..

# చెప్పండి మంత్రిగారూ!

తిరుపతి తొక్కిసలాట ఘటన ఏపీలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి రోజా మరోసారి విమర్శలు గుప్పించారు. తిరుపతి ఘటనలో మూడు రోజులైనా బాధ్యులపై కేసులు లేవని రోజా సెల్వమణి మండిపడ్డారు. తన సొంత టీంలోని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు కాపాడుకుంటున్నారని రోజా ఆరోపించారు. శనివారం నగరి క్యాంప్ కార్యాలయంలో రోజా మీడియాతో మాట్లాడారు. తిరుపతి తొక్కిసలాట ఘటన జరిగి మూడు రోజులు అవుతున్నా బాధ్యులపై కేసు నమోదు చేయకపోవటం దారుణమని రోజా మండిపడ్డారు. ఇంతటి దుర్ఘటన జరిగినా కూటమి ప్రభుత్వంలోని సీఎం, డిప్యూటీ సీఎంలకు బుద్ధిరాలేదని రోజా విమర్శించారు.


తిరుపతి తొక్కిసలాట ఘటనను న్యాయస్థానాలు సుమోటోగా స్వీకరించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రోజా కోరారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలో తొలి ముద్దాయి చంద్రబాబేనన్న రోజా.. సీఎం చంద్రబాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల వైకుంఠ ద్వారదర్శనానికి లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా.. కావాల్సిన ఏర్పాట్లు చేయలేదన్నారు. వైకుంఠ ద్వార దర్శనం ఉందని తెలిసి కూడా చంద్రబాబు కుప్పం పర్యటన పెట్టుకున్నారని.. తన పర్యటన కోసం మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని మోహరింజేసారని ఆరోపించారు. ఈ కారణంతోనే తిరుపతిలో భక్తుల భద్రతపై అధికారులు దృష్టి సారించలేదని రోజా విమర్శించారు.

ఘటన జరిగి మూడు రోజులు గడుస్తోందని.. చంద్రబాబు తన సొంత మనుషులను కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని రోజా మండిపడ్డారు. చంద్రబాబుకు హిందువులు అన్నా, శ్రీవారి భక్తులు అన్నా ఏ మాత్రం గౌరవం లేదని.. అందుకే తనకు కావాల్సిన వారిని టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎస్పీగా నియమించుకున్నారని ఆర్కే రోజా ఆరోపించారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తన టీంను కాపాడుకోవడమే చంద్రబాబుకు ముఖ్యమైందని మండిపడ్డారు. తొక్కిసలాట ఘటనకు చంద్రబాబు ప్రచార యావే కారణమన్న రోజా.. మూడు రోజుల ముందుగానే టోకెన్లు పంపిణీ చేసి ఉంటే దుర్ఘటన జరిగేది కాదన్నారు. చంద్రబాబు మూడు రోజుల కుప్పం పర్యటనలో స్వర్ణకుప్పం, కుప్పం విజన్ -2029 అంటూ ప్రచారం చేసుకున్నారని.. మూడుసార్లు సీఎం, 30 ఏళ్లుగా కుప్పం ఎమ్మెల్యేగా ఉండి చేయలేని పనిని ఇప్పుడు స్వర్ణకుప్పంగా చేస్తారా అంటూ ఎద్దేవా చేశారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్న రోజా.. క్షమాపణలతో ఈ ఘటనను సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో మహిళపై దాడి జరిగితే బెత్తం దెబ్బలతో సరిచేస్తాను.. ఎవరు తప్పు చేసినా ఊరుకోను, తాట తీస్తాను అంటూ హెచ్చరించిన పవన్ కళ్యాణ్ .. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని రోజా ప్రశ్నించారు. తిరుపతి తొక్కిసలాటకు టీటీడీ చైర్మన్, ఈఓ, జేఈఓ, ఎస్పీలు కారణమంటున్న పవన్ కళ్యాణ్.. మరి వారి తాట ఎందుకు తీయడం లేదని నిలదీశారు. తిరుపతి ఘటనలో బీఆర్ నాయుడు, వెంకయ్య చౌదరి, సుబ్బారాయుడిని శిక్షించడానికి పవన్ కళ్యాణ్ ఏ కులాన్ని చూసి భయపడుతున్నారని రోజా ప్రశ్నించారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేసిన పవన్ కళ్యాణ్.. ఆరుగురు భక్తులు చనిపోతే క్షమాపణలు చెబితే చాలంటున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్ సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఒక్కరు చనిపోతే హీరో దగ్గర నుంచి థియేటర్ యాజమాన్యం వరకూ మొత్తం 14 మందిపై కేసులు నమోదు చేశారన్న రోజా.. తిరుపతి తొక్కిసలాట ఘటనపై చంద్రబాబుతో సహా టీటీడీ ఛైర్మన్, జిల్లా ఎస్పీ సహా కారణమైన అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రోజా మండిపడ్డారు.

వైఎస్ జగన్ తిరుపతిలో బాధితులను పరామర్శించి ధైర్యం చెప్తే.., కూటమి ప్రభుత్వంను తిట్టాలంటూ బాధితులకు డబ్బులు ఇచ్చారని తప్పుడు వ్యాఖ్యలు చేశారని రోజా ఆరోపించారు. పవన్ కళ్యాణ్ సైతం బాధితులను పరామర్శించారని.. వారి బాధలుచూస్తే తనకు కన్నీరు వచ్చిందని ఆయనే చెప్పారని, మరి పవన్ కళ్యాణ్‌కు కూడా మేం డబ్బులు ఇచ్చామా అని రోజా ప్రశ్నించారు. మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...
ఆదివారం 12 జనవరి 2025

# తెలంగాణకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 27న తెలంగాణకు వస్తారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. సంవిధాన్ బచావో ర్యాలీలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు పాల్గొంటారని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. మరోవైపు కేసీ వేణుగోపాల్ వార్నింగ్ పైన మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.

## అందరి రిపోర్ట్ కేసీ దగ్గర ఉంది

అందరి రిపోర్టు కేసీ దగ్గర ఉందని, 20ఏళ్లు దృష్టిలో పెట్టుకుని పని చేయాలని కేసీ వార్నింగ్ ఇచ్చారని అన్నారు. ఇక టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు మహేశ్ కుమార్ గౌడ్. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను మూడు రోజుల్లో ప్రకటిస్తామన్నారాయన. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో మీడియాతో చిట్ చాట్ చేసి పలు అంశాలపై క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 27న కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. ఇద్దరూ కూడా తెలంగాణకు వస్తారని తెలిపారు. సంవిధాన్ బచావో ర్యాలీలో వారు పాల్గొంటారని వెల్లడించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై రిపోర్ట్..

దీంతో పాటు ఇటీవల కేసీ వేణుగోపాల్ నిర్వహించిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి సంబంధించిన అంశాలను మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సీక్రెట్ సర్వేపై ఇంటర్నల్ గా డిస్కషన్ చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై పార్టీ అధిష్టానం ఎప్పటికప్పుడు రిపోర్ట్ తెప్పించుకుంటోందన్నారు.

కచ్చితంగా మంత్రులంతా కూడా ప్రజల్లో ఉండాల్సిందేనన్నారు. ఎమ్మెల్యేలు సైతం ప్రజలకు, క్యాడర్ కు అందుబాటులో ఉండాల్సిందేన్నారు. ప్రతి నెల ఒక మంత్రి ఒక జిల్లాలో పర్యటించాలి, క్యాడర్ కు అందుబాటులో ఉండాలి. రాబోయే 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే విధంగా పని చేయాలన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకెళ్లాలని కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు..

అటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాలకు మద్దతివ్వాలని నిర్ణయించినట్లు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులుగా నలుగురి పేర్లను పరిశీలిస్తున్నట్లు వివరించారు. వారిలో అల్ఫోన్స్ నరేందర్ రెడ్డి పేరును ప్రధానంగా ముఖ్యమైన నేతలంతా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దాంతో ఆయన పేరు దాదాపుగా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పడం జరిగింది.

## కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లు డిమాండ్ చేసేందుకు ఆస్కారం..

'తెలంగాణలో కులగణన సర్వే 95శాతం పూర్తైంది. రాహుల్ గాంధీ చలవతోనే కులగణన సర్వే. కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను డిమాండ్ చేసేందుకు ఆస్కారం. వడ్డెర కులస్తులు కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులతో సరిపెట్టుకోవద్దు. ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థాయికి ఎదగాలి. బీసీలపై బీఆర్ఎస్ నేతలు కపట ప్రేమ చూపిస్తున్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

# 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు.




ఖమ్మం, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# సంక్రాంతికి ఊరికి వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి – కేసముద్రం ఎస్సై మురళీధర్




ఇనుగుర్తి, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): ఇనుగుర్తి మండలంలోని గ్రామాలలో కేసముద్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటోలో మైకుల ద్వారా ఊరికి వెళ్లే ప్రజలకు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేసముద్రం ఎస్సై మురళీధర్ ఒక పత్రికా ప్రకటనలో మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల ప్రకారం ఇనుగుర్తి మండలంలోని గ్రామాలలో ఆటోల మైకుల ద్వారా ఊరికి వెళ్లే ప్రజలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఊరికి వెళ్లే సమయంలో ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్ లో పెట్టుకోవాలని, ఇంటి సమాచారాన్ని పక్కవారి ద్వారా తెలుసుకుంటూ ఉండాలి, ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంట్లో ఒంటరిగా ఉన్నా మహిళలు, వృద్ధులు అపరిచిత వ్యక్తులు వస్తే తలుపులు తెరవకుండా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పలు రకాల జాగ్రత్తలతో కూడిన సూచనలు చేశారు.

# మండల ఏర్పాటు కు కదం తొక్కాలి రాజ్ కుమార్



బెల్లంపల్లి, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): నెన్నెల మండలం గంగారం గ్రామంలో శనివారం ఆవడం మండలం ఏర్పాటుకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం సేవలు ప్రజలకు త్వరగా అందేలా,దూర భారం తగ్గడం తో పాటు,మండల కార్యాలయాల సేవలు,వైద్యం, నిత్యం అందుతాయన్నారు.ప్రజల సౌకర్యార్థం మెరుగైన సేవలు అందేలా చూడాలని సంకల్పం తో ఆవడం మండలం గా ఏర్పాటుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారం తో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన అనేక సంక్షేమ మార్గాలను అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుందన్నారు.యువత కదం తొక్కాలని ప్రజల అభివృద్ధి కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు.ఆవడం మండలం గా ఏర్పడితే పరిధిలోని గ్రామాలు అభివృద్ధి లో ఆదర్శంగా నిలుస్తాయన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాముల దేవేందర్, చల్ల స్వామిరెడ్డి, హరీష్,రాయమల్లు, నరేష్, హరీష్, స్వామి, రాజేష్, రాజేందర్,శంకరి, మల్లేష్, రాజన్న, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు ..

# నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు..నేను తెలంగాణ వాడినే

**- దిల్ రాజు**



ఇన్నాళ్లు సినిమాలతో వైరల్ అయిన దిల్ రాజు ఇటీవల రాజకీయాలతో కూడా వైరల్ అవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా దిల్ రాజుని నియమించడం, టాలీవుడ్ తరపున మీటింగ్ పెట్టి సీఎంని అందరితో వెళ్లి కలవడం, ఆ మీటింగ్ గురించి మాట్లాడటం, సంక్రాంతి రెండు సినిమాలకు ఆయనే నిర్మాత కావడం, మూడు సినిమాలను ఆయనే డిస్ట్రిబ్యూట్ చేయడం.. ఇలా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్నారు. దీంతో పలువురు రాజకీయ నాయకులు దిల్ రాజు పై కూడా కామెంట్స్ చేస్తున్నారు.

అలాగే ఇటీవల సంక్రాంతికి వస్తున్నాం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిజామాబాద్ లో నిర్వహించగా ఆంధ్ర వాళ్ళు సినిమాలకు వైబ్ అవుతారు. మన తెలంగాణలో కళ్ళు, మటన్ కి వైబ్ అవుతారు అని దిల్ రాజు అన్నారు. అయితే దీన్ని కొంతమంది రాజకీయ నాయకులు నెగిటివ్ గా అర్థం చేసుకొని దిల్ రాజుపై విమర్శలు చేసారు. దీంతో దిల్ రాజు ఇటీవల తనపై వస్తున్న అన్ని విమర్శలకు సమాధానమిస్తూ ఓ వీడియో రిలీజ్ చేసారు.

ఈ వీడియోలో దిల్ రాజు మాట్లాడుతూ.. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు నా విజ్ఞప్తి. నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు. FDC రాజకీయాలకు వేదిక కాదు. FDC సినిమాలకు మాత్రమే ఉపయోగపడేలా చేస్తాం. చిత్ర పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా FDC ఛైర్మన్ అయ్యాను. హైదరాబాద్ లో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఉపయోగపడేలా FDCని తీర్చిదిద్దుతాను అని అన్నారు.

నిజామాబాద్ ఈవెంట్ ఇష్యూ గురించి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా వాసిగా నా సినిమా ఈవెంట్ అక్కడ చేశాను. నిజామాబాద్ పట్టణంలో పెద్దగా సినిమా ఈవెంట్స్ జరగవు. ఆ ఈవెంట్ లో నేను మన సంస్కృతిలో ఉండే దావత్ తెల్లకల్లు, మటన్ గురించి మాట్లాడాను. తెలంగాణ వాళ్లను నేను అవమానించానని, హేళన చేశానని సోషల్ మీడియాలో కొంతమంది పెట్టారు. సంక్రాంతికి రెండు సినిమాలు విడుదలవుతుండటం వల్ల నేను తెలంగాణ దావత్ ను మిస్ అవుతున్నానని, సినిమా రిలీజ్ అయ్యాక తెలంగాణ దావత్ చేసుకుంటానని చెప్పాను. నా మాటలను అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో కొందరు రాద్ధాంతం చేస్తున్నారు. నా మాటల వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతింటే క్షమించండి. తెలంగాణ సంస్కృతిని నేను అభిమానిస్తాను. బాన్సువాడలోనే ఫిదా సినిమాని తీశాను. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతిని ఫిదా సినిమా తీసుకెళ్లింది. బలగం సినిమా తెలంగాణ సమాజం మొత్తం ఆదరించింది. తెలంగాణ ప్రజలు మా సినిమా అని గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు బలగం సినిమాని అభినందించారు. తెలంగాణ వాసిని అయిన నేను తెలంగాణను ఎలా హేళన చేస్తాను. నా మాటల వల్ల మనోభావాలు దెబ్బతిన్న వారికి క్షమాపణలు అని తెలిపారు దిల్ రాజు.

# క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో 3వ ఎడిషన్ లో పాల్గొన్న కుడా ఛైర్మన్



హనుమకొండ, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): పిజెఆర్ గార్డెన్స్ లో క్రెడాయ్ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో 3వ ఎడిషన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధా రాణితో కలిసి పాల్గొన్న వరంగల్ కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి . ఈ సందర్భంగా క్రెడాయ్ రాష్ట్ర, వరంగల్ అధ్యక్షులు ప్రేమ సాగర్ రెడ్డి, ఈ. తిరుపతి రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం బ్రోచర్ రిలీజ్ చేశారు క్రెడాయ్ వరంగల్ ట్రై-సిటీలో అపార్ట్మెంట్లు, విల్లాలు, ప్లాట్లు మరియు కమర్షియల్ స్పేస్‌లతో సహా ఉత్తమమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను ఒకే పైకప్పు క్రింద ప్రదర్శించడానికి క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో 2025ని నిర్వహించిందని, రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచరిస్టిక్ హబ్‌గా, అభివృద్ధికి కేంద్రంగా వెలుగొందుతున్న చారిత్రక నగరం వరంగల్ అని ఈ నగరం ఇటీవల యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీగా గుర్తించబడిందని ఈ సందర్భంగా తెలియ చేశారు. వేగవంతమైన అభివృద్ధి మరియు పరివర్తన కోసం 13 స్మార్ట్ సిటీలలో వరంగల్ కూడా ఒకటని.. ఇలాంటి కార్యక్రమాలు త్వరితగతిన అభివృద్ధికి దోహదపడతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్స్ ఎన్. అమరెందర్ రెడ్డి, ఎస్.అమరలింగేశ్వరరావు, ఎం.రవీందర్ రెడ్డి, వరంగల్ సెక్రెటరీ జె. మనోహర్, జాయింట్ సెక్రటరీలు రాజేందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, ఈసీ మెంబర్ ఏ.నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

# స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి - ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్, 11 జనవరి ( క్రాంతిన్యూస్ : పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూపిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి.ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి. కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల ఆంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలి. తల్లి, దండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి అన్నారు

# మోడల్ స్కూల్ లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



నరసింహులపేట, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): స్థానిక మోడల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు టీచర్లు అందరూ ఈ సంబరాలలో పాల్గొన్నారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భోగి మంట వేసి దాని చుట్టూ విద్యార్థులందరూ ఎంతో ఆనందంగా నృత్యాలు చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు, హరిదాసు వేషధారణ ఎంతో ఆకట్టుకున్నాయి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.వెంకట్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే జరుపుకునే సంక్రాంతి పండుగ ఎంతో ప్రధానమైనదని, ఈ పండుగ మూడు రోజులు నిర్వహించుకునే ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. అదే విధంగా పాఠశాలకు సంక్రాంతి సెలవులు 11 వ తేది నుండి 17 వ తేది వరకు సెలవులు ప్రకటించడం జరిగిందనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

పర్వతగిరి, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం బాబా షరీఫ్ దర్గా లో ఈనెల 16, 17, 18 రోజులలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా శనివారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు నందు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో వాల్ పోస్టర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆవిష్కరణ చేశారు.అన్నారం షరీఫ్ దర్గా సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కు టోపీ పెట్టి, పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోతూ శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోటాపోతుల సారంగం, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, పర్వతగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు వినయ్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజబాబు, మధు, రవి, భాస్కర్, యాకయ్య, చురుపాక ప్రభాకర్, అన్నారం దర్గా షరీఫ్ ఇమాములు భాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ సమగ్ర అభివృద్ధి

**మా లక్ష్యం -మున్సిపల్ ఛైర్మన్ టిపిఆర్**

అమీన్పూర్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): అమీన్పూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానంగా సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, తదితర అభివృద్ధి పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అంగన్వాడీల పునరుద్ధరణకు కోకోకోలా సంస్థ సహకారం అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వేలేఫేర్ గురుకుల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేసిన ప్రిన్సిపాల్ శైలజరాణి

పర్వతగిరి, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): పర్వతగిరి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల (జామాల్ పురం) లో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో గురుకుల ప్రవేశ పరీక్ష (TGCET-2025) పోస్టర్ ను ప్రిన్సిపల్ శైలజ రాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ రాణి మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గాను 5 తరగతిలో ప్రవేశాల కొరకు 6 నుండి 9 వ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల (బ్యాక్ లాగ్ సీట్లు) కొరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేయుటకు చివరి తేదీ 01-02-2025 అని పరీక్ష 23-02-2025 న జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు పెద్దపీట

హుస్నాబాద్, 11 జనవరి (క్రాంతిన్యూస్): హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని ఆరో వ వార్డు ఎల్లమ్మ చెరువు వద్ద నలపై ఐదు లక్షలతో మైనారిటీ లకు షాదిఖానా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి శంఖు స్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో షాదీఖానాల కోసం గత శాసనసభ్యులు కోటి రూపాయలు ఇచ్చి ఎకరం స్థలం కేటాయించారు దాని పనులు కొనసాగుతున్నాయిఆ భవనం పూర్తి చేసి అన్ని రకాలుగా వాడుకుంటామని మైనారిటీలు చెప్పడంతో మరో నలపై ఐదు లక్షలు కేటాయించడం జరిగిందిఇది పూర్తి చేసే బాధ్యత నాది నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు వేములవాడ ,సిరిసిల్ల , జమ్మికుంట, హుస్నాబాద్ ప్రాంతాల్లో మాజిద్ ల అభివృద్ధికి ఐదు లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది అలాగే కరీంనగర్ ఉర్దూభవన్ లో గతంలో యాభై లక్షలు కేటాయించడం జరిగింది నా తర్వాత ఎవరు రూపాయి కేటాయించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటుంది భవనాలు మాత్రమే కాదు విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటున్నాం మొన్న మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ సందర్శించను మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి దానిని పరిష్కారం చేసే బాధ్యత నాది అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు



# ఆరోగ్య క్రాంతి



## చలికాలంలో విటమిన్ డి పెంచుకోండి ఇలా




హెల్త్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):చలికాలం వచ్చిందంటే చాలు.. చాలా సమస్యలొస్తాయి. జీవక్రియ నెమ్మదిస్తుంది. దీంతో బరువు పెరుగుతారు. ఇమ్యూనిటీ తగ్గుతుంది. దీంతో జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా వస్తాయి. ఈ సమస్యలన్నింటికీ కారణం విటమిన్ డి లెవల్స్ తగ్గడమే. ఎండ తగలకపోవడం వల్లే విటమిన్ డి తగ్గుతుంది. దీనిని పెంచుకోవాలంటే కొన్ని ఫుడ్స్ తీసుకోవాలి.

నువ్వులు : చలికాలంలో చలి పెరుగుతుంది. కాబట్టి,బాడీలో వేడిని పెంచే నువ్వులని తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు, కీళ్లకి బలం. దీంతో కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు తగ్గుతాయి. నువ్వులతో మీరు పచ్చళ్లు చేసుకుని తినొచ్చు. నువ్వులని పొడిలా చేసి కూరల్లో వేసుకుని తినొచ్చు. వీటిని తినడం వల్ల రక్తహీనత సమస్య కూడా దూరమవుతుంది. వీటిని పిల్లలకి నువ్వుల ఉండల్లా చేసి ఇవ్వడం వారి ఎముకలకి కూడా బలం.

మష్రూమ్స్ : మష్రూమ్స్ కూడా విటమిన్ డికి మూలం. వీటిని తినడం వల్ల విటమిన్ డి లెవల్స్ పెరుగుతాయి. వీటిని మీ డైట్‌లో యాడ్ చేయడం వల్ల విటమిన్ డి2, విటమిన్ డి లెవల్స్‌ని పెంచుకున్నవారవుతారు. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని తీసుకోడం అలవాటు చేసుకోండి.

ఉసిరి :చలికాలంలో దొరికే పండ్లలో ఉసిరి ఒకటి. వీటిని కూడా మీ డైట్‌లో ఏదో ఓ రకంగా తీసుకోండి. దీనిని తీసుకోవడం వల్ల పుష్కలంగా విటమిన్ సి అందుతుంది. దీంతో మలబద్ధకం దగ్గర్నుంచి జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీని పెంచి జలుబు, జ్వరం, దగ్గు సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. దీనికోసం మీరు ఉసిరి పచ్చడి, రసం, ఉసిరి పులిహోర వంటి వంటకాలు చేసి ఆ రుచిని ఆస్వాదించడమే కాకుండా.. ఆరోగ్య ప్రయోజనాలన్నింటినీ పొందొచ్చు.


సెరల్స్ :సెరల్స్, మ్యూసెల్స్ వంటి వాటిలో ఓట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి తినడం వల్ల మనకి పోషకాలు అందుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. అయితే, వీటిని తీసుకున్నప్పుడు న్యూట్రిషనల్ లెబుల్స్ తీసుకోవాలి. కారణం, లేబుల్స్ బట్టి విటమిన్ డి లెవల్స్ మారతాయి. కాబట్టి, అందులో ఉన్న పదార్థాలు, వాటిలోని విటమిన్ డి గుణాల కారణంగా వీటిని తీసుకోండి.

రేగిపండ్లు : చలికాలంలో పిల్లలకి ఎక్కువగా జబ్బు చేస్తుంటుంది. దీనికి కారణం ఇమ్యూనిటీ తగ్గడమే. అందుకోసం పిల్లలకి రేగిపండ్లని తినిపించాలి. కొంతమంది ఈ పండ్లు తింటే జలుబు, దగ్గు వస్తుందనుకుంటారు. కానీ, మోతాదులో తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. ఈ పండ్లలో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. ఈ పండ్లు తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. దీంతో చలికాలంలో కీళ్లు పట్టేయడం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఎముకల్ని బలంగా చేస్తాయి. ఇందులోని గుణాలు మలబద్ధకం సమస్యని దూరం చేస్తుంది.

చిలగడ దుంప..

ఈ టైమ్‌లో చిలగడ దుంపలు కూడా ఎక్కువగానే దొరుకుతాయి. వీటిని తీసుకుంటే మలబద్ధకానికి చెక్ పెట్టొచ్చు. వీటితో పాటు ఖర్జూరాలు కూడా సమస్యని దూరం చేస్తాయి. కాబట్టి, హ్యాపీగా వీటిని తినడం అలవాటు చేసుకోండి.

## రెగ్యులర్‌గా వీటిని తిని
## గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోండి



హెల్త్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):ప్రజెంట్ బిజీ లైఫ్‌స్టైల్‌లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. శరీరంలోని కొన్ని లక్షణాలను అంతగా పట్టించుకోరు. దీని వల్ల ఎక్కువగా ఆరోగ్య సమస్యలొస్తాయి. షుగర్, హైబీపి వంటివి నేడు చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్స్. పొటాషియం అనేది శరీరానికి కావాల్సిన ఖనిజం. ఇది శరీరానికి సరిపడా ఉండాల్సిందే. రక్తపోటు వంటి సమస్యల్ని తగ్గించుకోవడానికి పొటాషియం చాలా ముఖ్యం. రక్తపోటు తగ్గించేందుకు పొటాషియం లెవల్స్ బ్యాలెన్స్ చేయడం చాలా ముఖ్యం. పొటాషియం గుండె ఆరోగ్యానికి, ఎముకలు, నరాల ఆరోగ్యానికి చాలా మంచిది.

చిలగడదుంప :చిలగడదుంపలు తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. చిలగడదుంపల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. షుగర్, ఊబకాయం, క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడేందుకు చిలగడదుంప చాలా మంచిది. ఇది కంటిచూపుకి కూడా మంచిది. చిలగడదుంపల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

అరటిపండ్లు :పొటాషియం పుష్కలంగా ఉండే పండ్లలో అరటిపండ్లు కూడా ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. దీంతో పాటు బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనికోసం సీడ్స్, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యానికి ఎంతో మంచివి. అరటిపండులో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. మీడియం అరటిపండు మీకు ప్రతిరోజుకి అవసరమైన విటమిన్ బి6లో నాలుగింట ఓ వంతు అందిస్తుంది. ఇది మీ జీవక్రియకి కూడా మంచిది. బ్రెయిన్ డెవలప్‌మెంట్, ఇమ్యూనిటీని పెంచడంలో కీ రోల్ పోషిస్తుంది.

కొబ్బరినీరు :కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. కొబ్బరినీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఈ నీటిలో సోడియం, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ కొబ్బరినీటిలో పుష్కలంగా ఉంటాయి. ఈ నీటిని తాగితే శరీరానికి శక్తి అందుతుంది. ఈ నీరు తాగితే రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.

ఆకుకూరలు :చాలా మంది ఆకుకూరలు తినడానికి ఇష్టపడరు. అయితే, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆకుకూరలు చాలా ముఖ్యమైనవి. బచ్చలికూర, బ్రకోలీ వంటి ఆకుకూరలు తినడం వల్ల బీపి కంట్రోల్‌లో ఉంటుందని ఓ అధ్యయనంలో తేలింది. పొటాషియం ఎక్కువగా ఉండే ఫుడ్స్ తక్కువ కేలరీలతో పాటు కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు ఆకుకూరలు తీసుకోవాలి. ఇది అన్నీ వయసుల వారికి ఆకుకూరలు మంచివి.

## షుగర్ ఉన్నవారు ఈ తప్పులు చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పినట్లే


హెల్త్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):ఈ రోజుల్లో షుగర్ వ్యాధి అనేది అతి పెద్ద ముప్పుగా మారింది. దయాబెటిస్ కేసులు దేశంలో భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది దయాబెటిస్‌తో బాధపడుతున్నారు. దయాబెటిస్ వచ్చిన వారి రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గులకు లోనవుతాయి. దీంతో శరీర కణాలకు శక్తి అందక అలసటగా అనిపిస్తుంది. దయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే, జీవితాంతం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు చేయాలి. దయాబెటిస్ రోగులు చాలా మంది షుగర్ లెవల్స్ తగ్గించుకోవడం కోసం నానా ప్రయత్నాలు చేస్తూంటారు.షుగర్ తగ్గించుకోవడం కోసం కొందరు డైట్ ఫాలో అవుతున్నారు. మరికొందరు వ్యాయామం, జీవనశైలిలో మార్పులు చేసుకుంటున్నారు. అయితే, తెలిసో తెలియకో షుగర్ తగ్గించుకునే క్రమంలో కొన్ని తప్పులు చేస్తున్నారు. ఈ తప్పుల వల్ల షుగర్ లెవల్స్ అదుపు తప్పే ప్రమాదముంది. ఒక్కసారిగా హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇలా, హెచ్చుతగ్గులకు లోనైతే ఆరోగ్యానికి ప్రమాదం. అందుకే దయాబెటిక్ పేషంట్లు కొన్ని తప్పుల్ని నివారించాలి. ఆ తప్పులేంటో ఇక్కడ తెలుసుకుందాం.

కృత్రిమ స్వీటెనర్ల వాడకం

ఈ రోజుల్లో చాలా మంది షుగర్ ఉన్నవారు చక్కెరకు బదులు ఆర్టిఫిషియల్ స్వీటెనర్లను వాడుతున్నారు. సాధారణంగా ఆహారాలకు అదనపు రుచిని అందించడానికి చక్కెరకు బదులు వీటిని వాడుతుంటారు. షుగర్ పేషెంట్స్ చాలా మంది తాము తినే ఆహార పదార్థాల్లో వీటిని వినియోగిస్తున్నారు. అయితే, అప్పటి వరకు వీటి వాడకం బాగానే ఉన్నా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులు కలిగిస్తాయి. ఇవి తీపి పదార్థాలు తినాలనే కోరికను అమాంతంగా పెంచుతాయి. అలాగే చక్కెరపై శరీర సహజ స్పందనకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. వీటి బదులు సహజ తీపిని అందించే పండ్లు తింటే మేలు అంటున్నారు నిపుణులు. అవి కూడా మితంగా తినాలని గుర్తించుకోండి.

కార్బోహైట్రేట్లను పూర్తిగా నివారించడం

ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అధిక కార్బోహైడ్రేట్ ఆహారం మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని పెంచుతుంది.



అయితే, పూర్తిగా కార్బోహైట్రేట్లను నివారించడం చాలా పెద్ద తప్పు. మీరు గోధుమలు, వోట్స్, బార్లీ మొదలైన ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్స్‌ను తీసుకోండి. ఈ ఆహార పదార్థాలన్నీ రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడే ఇతర పోషకాలను కూడా అందిస్తాయి. మీరు కార్బోహైడ్రేట్లను పూర్తిగా నివారించడం ప్రారంభించినట్లయితే, చాలా ఆరోగ్యకరమైన పోషకాలను కోల్పోయే ప్రమాదముంది.

బ్రేక్ ఫాస్ట్‌లో ఫ్రూట్ జ్యూస్ తీసుకోకూడదు

మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్ల రసానికి దూరంగా ఉండటమే మేలు. మీరు పండ్ల యొక్క పూర్తి పోషకాహారాన్ని పొందాలనుకుంటే, వాటిని అలానే తినడం అలవాటు చేసుకోండి. అది కాకుండా ఆరోగ్యానికి మంచిదని ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం మానేయండి. ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అదే పండ్లలో తగినంత మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు వాటిని జ్యూస్ రూపంలో తీసుకుంటే, వాటి పోషక నాణ్యత తగ్గుతుంది. దీంతో దయాబెటిస్ రోగులకు హాని కలిగే అవకాశం ఉంది.

బ్రేక్‌ఫాస్ట్ చేయకపోవడం :చాలా మంది దయాబెటిక్ రోగులు ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయడం మానేస్తారు. అయితే, ఇది చాలా పెద్ద తప్పు. ఉదయాం అల్పాహారం తినడం మానేస్తే అది మీకు ప్రతికూలంగా మారే ప్రమాదముంది. దయాబెటిస్ విషయంలో అల్పాహారం చాలా ముఖ్యం. ఇది జీవక్రియను సమతుల్యంగా ఉంచుతుంది. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిల్ని నియంత్రిస్తుంది. చాలా మంది బ్రేక్ ఫాస్ట్ మానేసి.. లంచ్‌లో అతిగా తింటారు. దీనిక కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండకపోవచ్చు. దీంతో పాటు ఇన్సులిన్ సెన్సిటివిటీ మీద కూడా ప్రభావం చూపించవచ్చు.

పస్తులు ఉండటం :షుగర్ ఉన్నవారు అది తగ్గిందనే ఆలోచనతో ఒక్క పూట భోజనం మానేస్తుంటారు. అయితే, ఇది చాలా పెద్ద తప్పు అని నిపుణులు అంటున్నారు. ఇలా చేయడం వల్ల ఇంకో పూట ఎక్కువ తినాలనిపిస్తుంది. దీంతో, చక్కెరలో షుగర్ లెవల్స్ అదుపు తప్పే అవకాశం ఉంది. అందుకే ప్రతి పూట సమతుల్య ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోండి. అంతేకాకుండా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తినడం దయాబెటిక్ పేషంట్లకు మేలు.:

బ్రేక్ ఫాస్ట్‌లో తగినంత ఫైబర్ తీసుకోకపోవడం

రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో ఫైబర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది చాలా కాలం పాటు సంతృప్తిగా ఉంచుతుంది. అలాగే జీర్ణవ్యవస్థ పూర్తిగా సమతుల్యంగా ఉండటానికి సహాయపడుతుంది. అల్పాహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చడం వల్ల షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ఇది చాలా ముఖ్యమైనది. ఫైబర్ కోసం బ్రేక్‌ఫాస్ట్‌లో క్వినోవా సలాడ్, పెరుగు, చియా గింజలు, ఓట్స్, స్ట్రాబెర్రీలు వంటి వాటిని తీసుకోవచ్చు.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు బంగ్లాదేశ్‌కు షాక్..




స్పోర్ట్స్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): చాంపియన్స్ ట్రోఫీకి ముందు బంగ్లాదేశ్‌కు షాక్ తగిలింది. తమీమ్ ఇక్బాల్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మరోసారి రిటైర్మెంట్ ప్రకటించారు. ఇంతకు ముందు గతేడాది జూలైలో రిటైర్మెంట్ ప్రకటించిన విషయం విధితమే. తమీమ్ 2007లో బంగ్లాదేశ్ తరఫున అరంగేట్రం చేసి 70 టెస్టులు, 243 వన్డేలు, 78 టీ20 అంతర్జాతీయ మ్యాచులు ఆడాడు. 2023లో అప్పటి బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా జోక్యం తర్వాత.. 24 గంటల్లోనే తమీమ్ తన రిటైర్మెంట్‌ను నిర్ణయాన్ని మార్చుకున్నాడు. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ ఇప్పటికే సెలెక్టర్లకు తన నిర్ణయాన్ని తెలిపాడు. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జాతీయ జట్టులో తిరిగి చేరాలని గాజీ అష్రఫ్ హొస్సేన్ నేతృత్వంలోని ప్యానెల్ కోరగా.. తమీమ్ రిటైర్మెంట్‌పై పట్టువీడడం లేదు. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ సహా కొంతమంది ఆటగాళ్లు పునః పరిశీలించాలని సూచించారు. తాను చాలాకాలంగా ఇంటర్నేషన్ క్రికెట్‌కు దూరంగా ఉన్నానని.. ఆ దూరం అలాగే ఉంటుందని తమీమ్ పేర్కొన్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో తన అధ్యాయం ముగిసిందని.. తాను చాలాకాలం దీనిపై ఆలోచిస్తున్నానని తెలిపాడు. ప్రస్తుతం చాంపియన్స్ ట్రోఫీ రాబోతుందని, తాను దృష్టిలో కనిపించకూడదనుకుంటున్నట్లు చెప్పాడు. నజ్ముల్ హుస్సేన్ తనను జట్టులోకి తిరిగి రావాలని కోరాడని.. లక్షన్ కమిటీతో చర్చ జరిగిందని.. ఇప్పటికీ తనను జట్టులో చేర్చుకోవాలని కోరుకుంటున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నాడు. చాలాకాలం కిందట బీసీబీ సెంట్రల్ ఒప్పందం నుంచి బయటకు వచ్చానని.. ఈ విషయాన్ని తాను పక్కన పెట్టానని పేర్కొన్నాడు. బీసీబీ కాంట్రాక్ట్ జాబితాలో లేని క్రికెటర్ గురించి ఎవరైనా ఎందుకు చర్చించుకుంటారు..? స్వచ్ఛంగా తన స్థానాన్ని వదులుకొని ఏడాది కంటే ఎక్కువ కాలమైందని తెలిపాడు. దాని తర్వాత కూడా అనవసరమైన చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాడు. రిటైర్మెంట్, క్రికెట్‌లో కొనసాగడం ఒక క్రికెటర్, ప్రొఫెషనల్ ఆటగాడి హక్కు అని.. తనకు తాను సమయం ఇచ్చుకున్నానని.. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని భావిస్తున్నట్లు తెలిపాడు.

# రోహిత్, విరాట్‌ల గురించి చీఫ్ సెలెక్టర్, హెడ్‌కోచ్‌తో టీమిండియా కీలక భేటీ..!




స్పోర్ట్స్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):ఆస్ట్రేలియాతో ఇటీవల జరిగిన ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్ 1-3 తేడాతో ఓటమిపాలైంది. హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) అధికారులతో శనివారం కీలక సమావేశం నిర్వహించబోతున్నది. ఈ భేటీలో కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లీ భవితవ్యంపై సైతం చర్చించనున్నట్లు తెలుస్తున్నది. స్వదేశంలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో వరుసగా సిరీస్‌లను టీమిండియా కోల్పోయింది. సీనియర్ ప్లేయర్లు ఇద్దరూ బ్యాట్‌తో ఆకట్టుకోలేకపోయారు. వచ్చే నెలలో చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఇప్పటి నుంచే జట్టులో ప్రక్షాళన చేయాలా? ఐసీసీ ఈవెంట్ వరకు వేచి చూడాలా? అన్నదానిపై సైతం చర్చించనున్నట్లు సమాచారం. సీనియర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరూ తిరిగి ఫామ్‌లోకి వచ్చే అవకాశం ఇవ్వనుండగా.. చాంపియన్స్ ట్రోఫీలో భాగం అయ్యే అవకాశం ఉంది. రోహిత్, విరాట్ ఇద్దరూ వన్డేల్లో ఆకట్టుకున్నారు. 2023లో భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచ కప్ తర్వాత.. రోహిత్, కోహ్లీ 2024లో మూడు వన్డేలు మాత్రమే ఆడారు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీ ఫామ్ అంతంత మాత్రంగానే ఉన్నది. కోహ్లీ లంక టూర్‌లో వరుసగా 24, 12, 20 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ 58, 64, 35 పరుగులు చేయగలిగాడు. టెస్టుల్లో తమ ప్రదర్శనతో విఫలమైన ఇద్దరు ప్లేయర్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చేందుకు సరైన అవకాశమని చెప్పొచ్చు. వన్డేల విషయం పక్కన పెడితే రోహిత్, కోహ్లీ టెస్టుల భవిష్యత్తు మాత్రం భిన్నంగా ఉండే అవకాశాలున్నాయి. జూన్ వరకు టీమిండియా టెస్టులు ఆడబోదు. జూన్‌లో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడనున్నది. ఈ సిరీస్‌కు ముందు రోహిత్, విరాట్ ఫామ్‌పై అంచనా వేసి జట్టులోకి తీసుకోవాలా? లేదా? అన్న అంశంపై చర్చించే అవకాశం ఉన్నది. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ చేశాడు. ఆ తర్వాత భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. ఐదు టెస్టుల్లో 23.75 సగటుతో మొత్తం 190 పరుగులు చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మకు ఆస్ట్రేలియా పర్యటన పెద్ద పీడకలగా మారింది. పెర్త్ టెస్టుకు దూరమైన రోహిత్.. ఆ తర్వాత నాలుగు మ్యాచుల్లో కేవలం 31 పరుగులు చేశాడు. ఇక హెడ్‌కోచ్ గంభీర్‌తో పాటు కోచింగ్ స్టాఫ్ పనితీరును సైతం సమీక్షించే అవకాశాలున్నాయి.

# టెస్టులకు రవీంద్ర జడేజా గుడ్‌బై చెప్పబోతున్నాడా..?




స్పోర్ట్స్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టులకు గుడ్‌బై చెప్పబోతున్నట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్‌ను బట్టి తెలుస్తున్నది. జడేజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా టెస్ట్ జెర్సీని షేర్ చేశాడు. ఈ క్రమంలో క్రికెట్ నిపుణులతో పాటు అభిమానులు ఆల్‌రౌండ్ రిటైర్మెంట్ గురించి హింట్స్ ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు యూజర్లు స్పందించారు. ఓ యూజర్ రిటైర్మెంట్‌కు సంకేతమా? అంటూ ప్రశ్నించగా.. మరొకరు శు భాకాంక్షలు తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీ20 క్రికెట్‌కు జడేజా రిటైర్మెంట్ ప్రకించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చెత్త ఫామ్ కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. వీరిద్దరంత కాకపోయినా జడేజాపై సైతం విమర్శలు వచ్చాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను టీమిండియా 1-3 తేడాతో ఓటమిపాలైంది. ఆసిస్ పర్యటనలో జడేజా మూడు మ్యాచుల్లో కేవలం నాలుగు వికెట్ల తీశాడు. 27 సగటుతో 135 పరుగులు చేశాడు. సమాచారం మేరకు.. జడేజా ప్రదర్శనపై సైతం సెలెక్టర్లు దబుష్టి సారించారని.. సెలక్షన్ కమిటీతో బీసీసీఐ జడేజా భవిష్యత్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. జడేజా ఇకపై టెస్టుల్లో కొనసాగడం కష్టమేనని పలు మీడియా నివేదికలు పేర్కొంటున్నారు. భారత్ ఈ నెల 22 నుంచి ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచుల టీ20, మూడు వన్డేలు ఆడనున్నది. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇంగ్లాండ్ సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి సైతం జట్టును త్వరలోనే ప్రకటించనున్నారు. ఈ క్రమంలో ఇంగ్లాండ్‌తో సిరీస్, ఐసీసీ ఈవెంట్‌కు జడేజాను ఎంపిక చేస్తారా? లేదా? అన్ని ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ని దృష్టిలో పెట్టుకొని సెలక్షన్ కమిటీతో పాటు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో జడేజాకు అవకాశం ఇవ్వాలా? యువ ఆటగాళ్లను ఎంపిక చేయాలా? అన్న విషయంపై సెలెక్టర్లు చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది.

# సెమీస్‌కు సాత్విక్ జోడీ




స్పోర్ట్స్ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ):మలేషియా ఓపెన్‌లో భారత స్టార్ జంట సాత్విక్-చిరాగ్ సెమీఫైనల్స్‌కు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ఏడో సీడ్ భారత జోడీ 26-24, 21-15తో యీ సిన్ ఓంగ్-ఇ యి టియోను చిత్తుచేసింది. 49 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్ తొలి గేమ్‌లో ఇరు జట్ల షట్లర్లు హోరాహోరీగా పోరాడారు.మొదటి గేమ్ విరామానికి ముందు 11-9తో స్వల్ప ఆధిక్యంలో ఉన్న భారత ద్వయం దానిని 20-19కు తీసుకెళ్లింది. ఆ తర్వాత వరుసగా 4 పాయింట్లు సాధించి గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో మాత్రం ప్రత్యర్థికి పోరాడే అవకాశం ఇవ్వకుండా జోరు పెంచి వరుసగా మూడోసారి సెమీస్‌కు చేరింది.

KR TV క్రాంతి





# సినిమా న్యూస్

# ఆ నొప్పులు సరదాగా ఉంటాయి..!



మూవీ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్): టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.

గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

## సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు



మూవీ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్): 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కిన నటి నందిని రాయ్..



మూవీ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్ ): బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడుతుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ.అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. తొలి ఎకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకాళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించుకుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞతలు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకాళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సులు పొందానంటూ వీడియోను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది. స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతోపాటు కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడా నటించింది.

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్..



మూవీ న్యూస్, 11 జనవరి (క్రాంతిన్యూస్):టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్నాడు. #NTRNeel గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను సంక్రాంతి అనంతరం జనవరి 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ స్టార్ట్ అవ్వనున్నట్లు ఇందులోనే ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 7 నెలలలో ఈ సినిమా షూటింగ్‌ని కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతి లోపు సినిమాను తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com